**నారిగాడు పదకొండు గంటలకి, బడి సంచీ ఇంటికి వెళ్ళేసరికి, గవురి ఒళ్ళంతా దగ్గిరసా ముసాడంకె వేసుకుపడుకుంది. గజగజావాణికిపోతోంది. ఉండుండీ అంతేసిదూరానికి వినిపించే మూలుగులు మూల్గుతోంది.**

నారిగాడు అప్పుడు గాభరాపడిపోయేడు. ఏదో పెద్ద బస్సో, లారీయో వచ్చి తనన మాంతం గుద్దేస్తే?!.... పెద్దపాము వచ్చి కాటేసేస్తే?.... పులో, సింహమో వచ్చి మింగేస్తే?.... ఎంత భయంగా, ఎంత హడల్‌గా, ఎంత కంగారుగా వుంటుంది? అంత యిదిగా వుందిప్పుడు నారిగాడికి. గడగడ, గజగజ, వొణుకు, వళ్ళంతా వొణుకు. ఓర్నాయినో! ఆమ్మేంటిలా అయిపోయిందేంటి? ఎప్పుడూ కులాసాగా పనీ పాటూ చేసుకుంటూ వుండే అమ్మ?! పిల్లడికి అనారోగ్యం వస్తే చాకిరీ చెయ్యడమే గానీ, తనకి అనారోగ్యం ఎరగదు!!

వాడికేం చెయ్యాలో తోచలేదు. అంతా అయోమయంగా అనిపించింది. తను పొద్దున్నే బడికెల్తున్నప్పటికి బాగానే వుంది! పలకా, బలపం, పుస్తకాలు, పెన్నిలిచ్చి, బుగ్గల మీద చెరో ముద్దూ యిచ్చి పంపించిందే?! మరేంటిలా?!



## రచయిత పరిచయం

విశాఖపట్నం, దాబాతోట, శారదా వీధిలో నివాసం. మూడు పదుల వయసు. మూడు వందల పైన, కథలు ముప్పయి రేడియో నాటికలు + ఒక స్టేజి డ్రామా, ఆరు చిన్న నవలలు, కొన్ని కవితలు, బహుమతులు నాలుగు కథలకి, ఒక నవలకి.

—శివల జగన్నాధరావు.

న్నాడు!

బొంత కప్పుకునీ గవురి వణుకుతూంది. తిడ్తోంది. వణుకుతోంది! నారిగాణ్ణి ఓదారుస్తోంది. వాడినోతన్న హడలగొడ్తోంది. ఓదార్చుతోంది!

ఆ చిరుగు చిరుగుల పాకలో వాళ్ళు యిద్దరే. ఒకరికొకరు తోడూ, నీడా, మూడో మనిషి కిట్టువున్నా ఒకటే, లేకపోయినా ఒకటే! వుండేకంటే వాడు వుండక పోతేనేనయం!

అసలు యింత పిల్లడి దగ్గర్నించీ కిట్టుడు చాలా జోరు! కయ్యాలు, కొట్లాటలంటే వాడికి అన్నం, నీళ్ళకంటే ఎక్కువ! ఆ జోరు స్వభావానికి తోడయింది తోటి కుర్రాళ్ళ స్నేహం! పదేళ్ళకే కిట్టుడు పేకముక్కలాటలో, సిగరెట్లు కాల్చడంలో, జేబులుకొట్టడంలో ప్రావీణ్యం గడించేడు. చదువుకోమని తల్లి ఎంత మొత్తుకున్నా వినలేదు సరిగదా, ఒకటి రెండు మార్లు గవురి కోపగించుకుందని, మీది కెళ్ళి కొట్టేడుకూడా, దాంతో గవురి మరివాడి వూసెత్తుకోలేదు.

"నివ్వేం తగలడితే నాకేంటరిద్రపెదవా యింటికి మాత్రం తగలడక!" అని చెప్పేసింది, కాని—

యింటికి తగలడ్డం మానలేదు, కిట్టుడు "ఆడెట్లానూ సెడిపోనాడు! ఈడేనా

**ఆ తల్లికి ఇద్దరు బిడ్డలు. పెద్దవాడు కొరగాకుండా పోయాడు. రెండోవాడే దిక్కనుకుంది. వాడికి పెళ్ళయ్యాక మళ్ళీ ఆవిడకు సమస్య. కొన్ని బాధలు పోలీసోడి లాఠీ దెబ్బల్లాంటివి అవి పైకి కనబడవు.**

# చల్లటి

"ఏటయిందే? ఏటలా పడుకున్నావ్రా? మూల్గుతున్నావేం?" అడిగేడు గబగబాను, కంగారుగాను.

గవురి కొడుకు చెయ్యి పట్టుకుంది. తల్లిచెయ్యి వేడిగా అనిపించింది నారిగాడికి. గవురి వాడి చెయ్యి తన నుదుటికి తాకించుకుంది. చెంపలకి తాకించుకుంది. పొట్టకి తాకించుకుంది, ఓలమ్మో! అంతా వేడే! ఒళ్ళు ఒళ్ళంతా వేడిగా, పొయ్యి మీద గిన్నెలా కాల్తోంది!!

"నివ్వెల్లాకా, పంతులుగోరింటికి పన్లోకెళ్ళినాన్రా! ఒక్క గిన్నె ఇలా తోమేనూ! సరి! అయింతా చలిచలి! వొణికిపోతూ. నిలబడనేకా, అల్లకెలా చెప్పి, వచ్చీ, పడినానో నాకే తెల్దు!" అంటూ మంచమ్మీద, పక్కకి తొలగిన బొంతని మీదికి లాక్కుంది గవురి.

"యములోడొచ్చీ పట్టుకుపోతాడేంవోరా, నారిగా? నేను నచ్చిపోతే నువ్వు బతగ్గలవురా?"

నారిగాడు బావురుమన్నాడు.

"ఒద్దే! సవ్వొద్దే!"

"ఎంత ప్రేమరా నీకూ, అమ్మమీదా? నీ తనిలేనాయిన! మీయన్నకి లేకపోయినా, నీకైనా ప్రేముంది నామీద! నువ్వు పిల్లడివే! ఆడూ పిల్లడే! ఏటాన్నభం? నీకున్న అభిమానం, ఆడికి నేదు! పెద్దకాటి చెట్టంతున్నాడు సచ్చినోడేటాన్నభం? తల్లినే బకిరీ మింగుతాడు! మీ అయ్య ఎప్పుడో లేకండాకోనాడు! ఈడు వుండీ లేకుండా పోత కాస్తసదుంకోని, బాగుపడ్తే బావుణ్ణ"ని గవురి చిన్న కొడుకు నారిగాడ్ని బడిలో వేసింది.

రెండు క్లాసులు బాగానే చదుకునాస్తున్నాడు నారిగాడు.

ఈమధ్య కిట్టుడు సారా కూడా తాగుతున్నాడని తెల్సింది గవురికి." యిషంతాగనీ నాకేం ఆడేం ఛస్తే?" అనుకుంది, ఆణ్ణి స్నేహితులు మరికొంచెం పాడుచేస్తున్నారు! అసలేకోతి! ఆపైన కల్లు తాగిందిట! నిప్పు రొక్కిందట! అన్నట్టుంది కిట్టుడి వ్యవహారం! అదసలే చెడ్డోడు! మూర్ఖుడు! ఆ బుద్ధిలేనోణ్ణి బూతు సినీమాలు, కోతుల పటాలం పాడుచేస్తున్నాయి మరింత!!

నారిగాడు దరమాసుపత్రికెళ్ళేడు తల్లి

మందుకోసం. అక్కడ వర్సగా పాతి. సున్నం వేసిన రాళ్ళు కూడా లంచం లంచం అని తనని వేపుకు తిన్నట్టయ్యి.

బెదిరి, హడలి వచ్చేసేడు నారిగాడు. బొంతకింద తల్లి పుంచిన పాత రూపాయి నోటు, మందుల షాపుకిచ్చి. రెండు మాత్రలు తెచ్చి వేసేడు తల్లికి.

* * *

నారిగాడు ఇల్లంతా గాలించేడు. తన పదో క్లాసు అచ్చు పుస్తకాలు నాలుగు కనిపించటం లేదు!! పరీక్షలు నెత్తిలో జులు న్నాయి!! తల్లికి చెప్పేడు.

"ఇందాకా ఆ నచ్చినోడొచ్చి. చొక్కా కిందదాచుకుని ఏదో తీసుకుపోనాడ్రా! అవేనేమో!" అని చెబితే, నారిగాడి గుండె గుభిల్లుమన్నాది. బయటికి పరిగెత్తేడు.

దోవలో నారిగాడితో చదివే సత్యం కనిపిస్తే. నారిగాడు తనకష్టం చెప్పుకుని— కన్నీళ్ళుతుడుచుకున్నాడు. నేనింకా ఆ సంగతే నీకు చెపుదామనొస్తున్నా మీయింటికి. నువ్వే దార్లో కనిపించేవు" అన్నాడు సత్యం.

"ఏ సంగతి?"

"అదే! మీ అన్నయ్య నీ పుస్తకాలు పాతకాయితాలు కొనేకొట్లో అమ్మేసేడ్రా! నేనప్పుడు అక్కడ వున్నాను. చూసేను. నయం! నేనప్పుడక్కడున్నాను కాబట్టే... నీ యదృష్టం! ఆ పుస్తకాలునాలుగురూపా యిలికిస్తానన్నాడు మీ కిట్టుడు. రూపాయి కంటే కొననన్నాడుకొట్టోడు. ఆ రూపాయి తీస్కుని వెళ్ళిపోయేడు కిట్టుడు. రూపాయి చాలు యింతసారాతాగడానికి! ఆడికి డబ్బు విలువ తెలీదు! పుస్తకాల విలువ తెలీదు! నీ చదువు విలవతెలీదు! మీ అమ్మవిలవ తెలీదు! తెల్సిందొక్కటే! అవసరం!!"

"పుస్తకాలా కొట్లోనే వున్నాయా?"

"నేనాడబ్బులిచ్చి కొన్నాను వెంటనే? లేకపోతే. ఆలశ్యం అయితే. ఆడు అవి సంచీలు చేసి అమ్మేస్తాడు! మా యింట్లో పుస్తకాలున్నాయి. రా, ఇస్తాను!"

అవాళ సత్యం చేతులు తమ కళ్ళకద్దుకుంది గవురి. "నాయన్నాయినా! నువ్వు శానా పెద్దోడవుతావు! మా వోడిని వొద



# మబ్బులు

శివల జగన్నాథరావు

లకు! మీరిద్దరూ పెద్దోళ్ళవ్వాలి!" అని, వాళ్ళిద్దరి తలలమీద చేతులు వేసి, ఆశీర్వదించింది.

❊ ❊ ❊ ❊

సత్యం పెద్దవాడయ్యేడు. ఎమ్మేపాసయి మంచి ఆఫీసులో, మంచి వుద్యోగమే చేస్తున్నాడు. నారాయణ (నారిగాడు) బియ్యే అతికష్టం మీద చదివి, పాసయి, తన ఓీద స్థితిగతులతో కుస్తీలు పడుతూ, ఎలాగయితేనేం, గుమాస్తాపనిలో ప్రవేశించేడు.

గవురి చాలా చాలా పెద్దదయిపోయింది.

నారాయణ నామస్మరణలో రోజుల్ని వెళ్ళదీస్తోంది.

కిట్టుడు అయిదేళ్ళ క్రిందట, బాగాతాగి గుండె ఆగీ మరణించేడు. ఆ కబురు తెలిస్తే గవురికి నాల్రోజులు ఏడుపూ రాలేదు. మాటారాలేదు. అచేతనంగావుండిపోయిందలా.

ఈ మధ్యే నారాయణకి పెళ్ళయింది.

నారాయణ భార్యకమల, మొగుడికంటే మూడాకులు ఎక్కువ చదివింది. ఎందులో తెలివి తేటల్లో, గడుసుదనంలో, చమత్కారంలో, అస్సలు చదువు ఎనిమిదే. వడ్డీ చదువు మాత్రం బోలెడు!

వాళ్ళ యిల్లుమారింది. చిన్నదేఅయినా, అదిప్పుడు పాకకాదు. డాబాయిల్లు. రెండే గదులిల్లది. నారాయణ, కమల పడుకున్న గది ఒకటి. మరోటందులో అర్ధపావుంటుంది. అయినా ఆ గదిలో ఎలుకలు బస్తాల్లో ఎక్కించితే, మూడు బస్తాలుంటాయి. నారాయణ యివ్వదలచిన ఇంటద్దెకి అంతకంటే పెద్దదీ, మంచిదీ ఇల్లురాదుగాక రాదు.

గవురి ఆ అర్థపావు గదిలో పడుకుంటోంది. ఎలుకలామెని పడుక్కోనియ్యడం లేదు. మీదపడ్తున్నాయి. కరిచీ చంపుతున్నాయి. కరిచినప్పుడల్లా గవురిగోలపెడితే నారాయణ డాక్టరు దగ్గరికి తీసికెళ్ళి ఇంజెక్షనిప్పించేడు. "ఒరే! నేనిందలో పడుక్కోలేన్రా" అని ఏడ్చింది గవురి నారాయణ బాధపడ్డాడు.

"పోనీ మా గదిలో పడుకో" అని చెప్పేడు.

"అదేం మాటండీ? అలా ఎలా కుదుర్తుందండీ?" అంది. కమల సన్నాయి నొక్కులు నొక్కింది.

మొగుణ్ణి ముద్దుల కెరటాలతో ముంచెత్తింది. ఆసరికీ లొంగిరానంటే, తన కన్నీటి ప్రవాహంలో ఆతడిని తడిపేసింది ఆ అల్పమానవుడు భార్యబలానికి దాసోహం పలికేడు.

"ఎలా అవుతుందే? మేంపడుకున్న గదిలో ఎలా పడుకుంటావే?" అని మూలిగేడు.

గవురి ఎలకలికే తన ఆఖరి జీవితం అంకితం చేస్తున్నాననుకుంది.

"పాపం, మా అత్తమ్మ కష్టం చూళ్ళేకండా వున్నాను" అని కమల యిరుగు పొరుగులతో, కన్నీళ్ళతో పలికింది.

కొన్ని బాధలు పోలీసోడి లాఠీదెబ్బల్లాంటివి. అవి పైకి కనబడవు. తెలియవు.

గవురిని పెద్దఎలక కరిచింది. ఇంజక్షనిప్పించినా గాయం మానలేదు. ఎలక్కిజడిసి గవురి, యింటిముంగిట చాపబొంత వేసుకుపడుకుంటోంది. గాయం బాధపెడ్తోంది గవురిని. ఆ స్థితిలో సత్యం వచ్చేడు, స్నేహితుడిని చూద్దామని. గవురి స్థితి చూసేడు. జాలిపడ్డాడు. నువ్వు ఇవాళ యింతకంటే ఎక్కువ అద్దెయిచ్చుకోడానికి జడిసీ, ఈ కొంపలో వున్నావు! మీఅమ్మ చచ్చిపోతే, రేపు యింతకంటే ఎక్కువ బాధపడతావు!! డబ్బు కోసం, ఆవిడ ప్రాణంబలిచేయకు నారాయణా, వెధవడబ్బు ఎలాగయినా సంపాయించవచ్చు! మీఅమ్మపోయేకా, మళ్ళా ఆవిడని బతికించలేవు! ఎన్నివందలు, వేలు, లక్షలు రూపాయలు పోసినా ఆమె మళ్ళారాదు నీకు! అని సత్యం చెప్పేడు నారాయణకి. గవురికి మరో డాక్టరుచేత మందిప్పించేడు సత్యం. రెండు రోజుల్లో, నారాయణ, గాలించీ, గాలించీ, మరోమంచి, సదుపాయంవున్న ఇల్లు సంపాదించేడు. ఆయింటికి వెళ్ళిన నాటిరాత్రి, గవురి సుఖంగా, ఆదమరిచీ, గుర్రుపెట్టీ పడుకుంది. అప్పుడామెని చూస్తే, నారాయణ కళ్ళు ఒక్కసారి వర్షించేయి – అవి చల్లటి మబ్బులు.

సంవత్సరమునకు రు.2000/- లభించు
కేంద్ర ప్రభుత్వ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలు!
మరియు తాడికొండ, సర్వేల్లి, కోడిగన్‌హళ్లి మొదలగు
రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్సు పరీక్షలు.
10సం॥ 13 సం॥ మధ్య వయస్సుగల బాలబాలికలకు
హైదరాబాద్, ఋషీవాలీ పబ్లిక్ స్కూల్సు మరియు
రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్సు మొదలగు వానిలో
పూర్తి స్కాలర్‌షిప్పులకు
క్లాసులు 1985 మే 1 వ తారీఖు నుండి ప్రారంభం!
పరీక్ష అప్లికేషనులు పంపు
ఆఖరు తేదీ మే. 15 వ తారీఖు
వివరములకు: ఫోన్ 22084
శ్రీ విద్యావిహార్
పబ్లిక్ స్కూలు
లలితానందనగర్, రింగురోడ్, గుంటూరు-6
PRAGATHI